Visit us @ http://epaper.suryaa.com

సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం,19 జూలై 2024, పేజీలు : 05

విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....

72070 10600

98491 10524

www.suryaakmrnzb@gmail.com

# రైతు రుణమాఫీ సంబరాలు

## పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 18

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం రోజున ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వేలాదిగా మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి క్యాసంపల్లి రైతు పల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని రైతులతో పాటు రుణమాఫీ ప్రకటించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విని ఒక్కసారిగా రేవంత్ రెడ్డి జిందాబాద్ అని నినాదాలతో రైతు వేదిక మారుమోగింది. ఈ సందర్భంగా రైతులు ఒకరికిఒకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రైతుల సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ., రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15లో రుణమాఫీ చేస్తామన్నారు. అది నేటి నుండి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మనమతిప్పదు అని దానికి నిదర్శనం అన్నారు .మొదటి విడతగా నేడు కామారెడ్డి జిల్లాలో 235 కోట్ల 62 లక్షల 46 271 రూపాయలు లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గం 57 కోట్ల 36 లక్షల 20 వేల 517 రూపాయలు ఈరోజు రైతు రుణమాఫీ జరిగాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా 49 వేల 541 రైతులకు రుణ విముక్తి కలిగింది ఈనెల 25 నుండి 150000 వరకు ఆగస్టు 1 నుండి 15 వరకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ రుణ రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడి రైతులు సంబరాల్లో మునిగి తేలుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ రుణమాఫీ వినియోగించుకోవాలని ఒకవేళ ఎవరికైనా కానీ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంబంధిత బ్యాంకర్లు కలిసి రుణమాఫీ చేయించుకోవాలని ఆయన సూచించారు లేనియెడల సంబంధిత అధికారులను కలిసి తమ రుణాలను మాఫీ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కైలాస్ శ్రీనివాసరావు, లోయలపల్లి నర్సింగరావు ,బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్ల రాజు ,కంపరి శ్రీనివాస్, ఆయా వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు రైతు నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు రైతు నివేదిక అధ్యక్షులు కార్యదర్శులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు

## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

బిక్కనూర్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్

ముదిరాజ్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద ముదిరాజులను ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జల బిక్షపతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బి సి డి నుండి బీసీఏలోకి మార్చాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ పదవులలో పెద్ద పీట వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బండి రాములు, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, డాక్టర్ సత్యనారాయణ, ఉప్పరి రమేష్, బత్తుల లక్ష్మీ నర్సింలు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.

బీర్కూర్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్



బీర్కూర్ మండలంలో రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మాజీ ఎంపీపీ రఘు మాట్లాడుతూ., ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రుణమాఫీ చేయడంతో రైతులు అందరూ సీఎం రేవంత్ రెడ్డికి శాసనసభ్యులకు రుణపడి ఉంటామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు రైతు వేదిక వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్ పటేల్ ,బసవరాజ్ పటేల్, శశికాంత్, ఆరిఫ్, కోరిమే రఘు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిధులే రుణ మాఫీ కోసం మళ్లిస్తున్నారా!

రాజంపేట, జూలై 18, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం యసంగి, వానాకాలం పంట సహాయం కిందా ఎకరాకు ఐదు వేల రూపాయలు గత ప్రభుత్వంలో ఇచ్చినట్లు ఎకరానికి రూ. 5000 చొప్పున ఒక విడతకు రైతుబంధు కోసం ఇచ్చే మొత్తం రూ. 7,400 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ఎకరానికి రూ. 7500 చొప్పున ఒక విడతకు రైతుబంధు కోసం ఇవ్వాలంటే అయ్యే మొత్తం రూ. 11,100 కోట్లు. ప్రస్తుతం రుణ మాఫీ కోసం ఖర్చు చేయబోయే మొత్తం సుమారు రూ. 6,800 కోట్లు. వానాకాలం రైతు బంధు ఇవ్వకుండా ఆ నిధులే రుణ మాఫీ కోసం ఖర్చు చేస్తున్నారని ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారన్నారు. రైతు భరోసా ఎగ్గొట్టిందానికి, కౌలు రైతులకు పదిహేను వేలు ఎగ్గొట్టినదానికా, ఆటో కార్మికులకు



12,000 ఎగొట్టినదానికి, వృద్ధాప్య పింఛన్ 4 ఎగ్గొట్టిందానికా, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం నెగోట్టి న దానికి, దేనికి ఈ సంబరాలు అని రాజంపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఆముదాల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రక టన ద్వారా ప్రశ్నించడం జరిగింది.

# ప్రజల ప్రభుత్వ స్థలంలోని బోరు బావిని

## అక్రమార్కుడి పరం చేసే విధంగా ఎం పీ ఓ విచారణ పేరుతో ప్రణాళికలు

- స్థానిక ఎంపీడీవో ను సైతం పక్కదారి పట్టించే తరహాలో ప్రణాళికలు
- ఈ ఉచ్చులో ఎక్కడ తాను ఇరుక్కుంటానేమో నన్న భయంతో రేపో మాపో బదిలీ .
- బీర్కూర్ మండలానికి బదిలీ చేయించుకునే ప్రయత్నం చేస్తు రిలీజింగ్ ఆర్డర్ కోసం ఎంపిఓ తాపత్రయం
- విచారణ పూర్తయ్యే వరకు సదరు బోరు బావిని సీజ్ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాల్సి ఉన్న అటువైపుగా చర్యలు శూన్యం.
- సదరు బోరు వ్యవహార నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతానని ఎంపీడీవో గోపాల్ వివరణ.



**బిచ్కుంద, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రభుత్వ నిధులతో ప్రజల మరియు ప్రభుత్వం స్థలంలో వేసిన బోరు బావి విషయంలో అప్పటి బిచ్కుంద గ్రామపంచాయతీ కార్యదర్శిగా వ్యవహరించి నేడు ఎలాంటి స్థాన చలనం లేకుండా ఇదే మండలంలో ప్రమోషన్పై ఎంపిఓ గా విధి నిర్వహణ చేస్తున్న షేక్ మహబూబ్ **సూర్య మేజర్ న్యూస్ దినపత్రిక** లో వచ్చిన కథనాన్ని ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనదైన శైలిలో విచారణ పేరుతో సదరు ప్రజలకు సంబంధం ఉన్నటువంటి బోరుబావిని అక్రమార్కుడి పదం చేసే పనిలో భాగంగా తూతూ మంత్రపు విచారణ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. సదరు విషయంలో ఆ బోరు బావి పబ్లిక్ కు సంబంధించిన ప్రభుత్వ ప్రజల స్థలంలో ఉండడమే కాక ఆ బోరు బావి అక్రమార్కులు తాము స్వంతంగా వేసుకున్నట్లు ప్రభుత్వపరమైన నిధులతో వేసిన బోరుబావి కూలిపోయి కూడుకుపోయిందంటూ వారు చెప్పిన విధంగా వివరణలు సైతం సొంత నిర్ణయాలతో రాసుకొని అక్కడే అప్పటికప్పుడే పోగైన కొందరు ఏమీ తెలియని వ్యక్తులతో అవసరమైతే సదరు అక్రమార్కుడి బంధువుల ద్వారా ఆర్థిక సహాయం మాటున చేబదులు నగదు లావాదేవీలు జరిపే కొందరికి వ్యక్తుల చేత సంతకాలు చేసుకొని విచారణ పేరుతో వచ్చినటువంటి బిచ్కుంద గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది కృష్ణారెడ్డి హనుమంతరావు ఎంపీఓ మహబూబ్ ఎంపీడీవో గోపాల్ లు కేవలం కాగితాలకి పరిమితం అన్న చందంగా విచారణ పత్రాలను పూరించుకొని సదరు బోరు బావి విచారణ ముగిసే వరకు తమ స్వాధీనంలోకి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు ఎక్కడ ఈ విషయమై ఆరా తీస్తే తాము ముగించిన విచారణ పాత్రలను రికార్డులకు ఎక్కించాలన్న దీపంతోనే అక్రమార్కుడికి వంద పాడే విధంగా చేతులు దులుపుకోవడం గమనించదగ్గ విషయం. ఇదిలా ఉంటే సదరు బోరు బావి విషయమై గత వారం పది రోజుల పైబడి నుండి వార్త కథనాలు వస్తున్నప్పటికీ ఈ బోరు వ్యవహారంలో అక్రమార్కుడికి నోటీసులు జారీ చేసి విచారణ పూర్తి అయ్యే వరకు బోరుబావిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాల్సింది పోయి అక్రమార్కుడి కను సన్నల్లు ఉన్న కొందరు బడ నేతల ఒత్తిడి లకు తలొగ్గి ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో వెనుకంజ వేస్తున్న అధికారులు అదేవిధంగా సదరు బోరుబావి అక్రమార్కుడి ఆదినంలోకి వెళ్లేందుకు కీలకంగా వ్యవహరిస్తున్న ఎంపీ ఓ మెహబూబ్ ను బాధ్రుడిని చేస్తూ శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముున్ముందు ఇలాంటి అక్రమాలకు ఎవరు పాల్పడకుండా అధికార సిబ్బంది సైతం ఇలాంటి తప్పుడు పనులు చేయకుండా నిబంధనలకు లోబడి తమ వీధి నిర్వహణలో చేసుకొనే విధంగా క్రమశిక్షణతో మెలుగుతూ ప్రజలకు సక్రమంగా సేవలు అందే అవకాశాలు ఉన్నాయని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి సదరు బోరుబావిని ప్రజాపారం చేయడంతో పాటు ఇందులో కీలకంగా వ్యవహరించిన అధికారులు మరియు అక్రమార్కుడి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఈత చెట్లు నాటిన ఎక్సైజ్ సీఐ



**బిబిపేట్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాందాపూర్ గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో అబ్కారీ సీఐ మధుసూదన్ రావు, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, గ్రామ గౌడ కులస్తులతో కలిసి 300 ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అబ్కారీ సిఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ మాందాపూర్ గ్రామంలో లో 300 ఇస్సానగర్ గ్రామంలో 300 ఈత చెట్లు నాటడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని గీతవృత్తిని మరింత అభివృద్ధి చేసేందుకే ఈత గ్రామ గ్రామాన ఈత చెట్లు నాటించే కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్, కిష్టా గౌడ్ వెంకట్ స్వామి గౌడ్ నర్సాగౌడ్ శ్రీనివాస్ గౌడ్,వెంకట్ గౌడ్, దయానంద్ గౌడ్, సాయి కుమార్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు తిరుపతి రెడ్డీ, పెద్ద రాజిరెడ్డి, రాకేష్ రెడ్డి, రంగు శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి,స్వామీ,అబ్కారీ సిబ్బంది జీవన్,శ్రీనివాస్,స్వాతి, అపూర్వ, పావని తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ముఖ్యమంత్రి

## ప్రసంగాన్ని వీక్షించిన రైతులు...

**బిక్కనూర్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వ్యవసాయ అధికారులు వీక్షించారు. రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించగానే రైతు వేదికలో రైతులు హర్షం వ్యక్తం చేసస్తా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మండలంలో భారీ వర్షం

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 18**



కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి, లింగాపూర్, అడ్లుర్ ఎల్లారెడ్డి, తిమ్మప్ప పల్లి, రామేశ్వర్ పల్లి, రాజంపేట, సరంపల్లి, చిన్న మల్లారెడ్డి తదితర ప్రాంతాల్లో గురువారం సాయంత్రం నుంచి సుమారు గంటపాటు భారీ వర్షం పడింది. ఈ వర్షంతో ద్విచక్ర వాహన చోదకులకు తీవ్ర అంతరాయం కలిగింది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఒక్కసారిగా కామారెడ్డి లో వాతావరణం మారిపోయి తీవ్రంగా వర్షం పడటం వ్యవసాయదారులు ఊపిరి పీల్చుకున్నారు. రైతులు పంట పొలాలలో వరి నాట్లతో పాటు పంట పొలాలలో బిజీ బిజీగా ఉన్నారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు దిగులు చెందారు. మొత్తానికి జూలై మాసంలో భారీ వర్షాలు ఉంటాయని అనుకున్న సమయంలో 15 రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఒక భారీ వర్షం పడలేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక చెరువులలోకి వరద నీరు రాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ జూలై మాసంలో భారీ వర్షాలు కురిస్తేనే గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని పలువురి అభిప్రాయం.



## సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం.

ఎడపల్లి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల లో ఇచ్చిన హామీ నెరవేర్చడంలో ఎంతో ఆనందనియమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎల్లయ్య రజిత యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడ్డ పోశెట్టి, సరిదాస్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు ఐరన్ల నవీన్, మాజీ బోధన్ సి డి సి చైర్మన్ శంకర్ నాయుడు, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు శివరామ ప్రసాద్, డిసిసి డెలిగేట్ యాసాడ రాజ్ కుమార్, మైదం ప్రతాప్ రెడ్డి, బండారు హాబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ని పగడ్బందీగా పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 18






అర్హులైన పేదలందరికీ పగడ్బందీగా రుణమాఫీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి రైతు రుణమాఫీ షెడ్యూల్ను ప్రకటించిన నేపథ్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు బ్యాంకు సిబ్బంది రుణమాఫీ పై తగు ఆదేశాలు జారీ చేశారు ..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ యూనిట్ గా తీసుకొని 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులకు మూడో విడతల్లో గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. మొదటి విడతలో గురువారం రోజున లక్ష రూపాయలు ఆ లోపు పంట రుణాలు మాఫీ చేసేందుకు బ్యాంకులకు మరియు వ్యవసాయ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు రుణమాఫీ చేసే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు .మొదటి విడతగా జిల్లాలో 49541 మంది రైతులకు 235 కోట్ల 65 లక్షల రూపాయలను రుణమాఫీ వర్తి వర్తిస్తుందన ప్రతి బ్యాంకులో రుణమాఫీకి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత రైతులకు మాఫీ అయ్యేలా పగటిబందీగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు .పంట రుణాలకు మాత్రమే మాఫీ చేయాలని ఇతర రుణాలకు వర్తింప చేయరాదని బ్యాంకర్లను ఆదేశించారు. ఎవరికైనా పంట రుణాల మాఫీ జరగకుంటే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 99 66649838 వ్యవసాయ శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 72 88 894 616 నెంబర్ నెంబర్ ను సంప్రదించాలని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాసరెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి ఎల్డీఎం రవికాంత్ అన్ని శాఖల బ్యాంక్ మేనేజర్ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తులతో జాగ్రత్త..!

**సైబర్ నేరానికి గురి అయితే 1930 కాల్ చేయండి**

**సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్**



ఎల్లారెడ్డి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపికే ఫైల్స్ పంపిస్తున్నారు అని, సైబర్ నిరస్తులతో జాగ్రత్తగా ఉండాలని ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బోజ్జా మహేష్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరూ కూడా సైబర్ నేరానికి గురి కావద్దని కొన్ని జాగ్రత్తలు తెలియజేశారు. సైబర్ నేరస్తులు మన వాట్సాప్ కు ఫేక్ ఫైల్స్, పంపిస్తున్నారని, దీన్ని మనము అకేస్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది, దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే,పోన్ పే, మరియు యు పి ఐ , ద్వారా డబ్బులు దోచేస్తున్నట్లు తెలిపారు, ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా అపెక్ ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు కాబట్టి జాగ్రత్తగా ఉండాలని కోరారు ఏదయినా ఫేక్ ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదని అన్నారు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గవర్నమెంట్ ఇన్ లో రిపోర్ట్ చేయాలి అని సూచించారు.

## సీఎం, ప్రభుత్వ సలహాదారు చిత్రపటానికి పాలాభిషేకం

- **అంబరాన్ని అంటిన కాంగ్రెస్ రుణమాఫీ సంబురాలు.**
- **బాణసంచాలతో కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**
- **రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
- **కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ**



రాజంపేట, జులై 18, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులుకాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తుండడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇది **'వ్యవసాయం పండుగ'** అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు అన్మాల రామ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుం టున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు బత్తుల కిషన్, రాజా గౌడ్, అనుమాల రమేష్, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన ఆశా కార్యకర్తలు.

## రెండు గంటల పాటు బైఠాయించి ఆందోళన నిర్వహించిన ఆశ కార్యకర్తలు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఐటీయూ డిమాండ్.






కామారెడ్డి, జిల్లా ప్రతినిధి
సూర్య మేజర్ న్యూస్, జూలై 18

ఆశ వర్కర్లు 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వమిచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ గురువారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ఆశా కార్యకర్తలు ముట్టడించారు. ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ కార్యాలయము ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్య క్రమాలను విరమించమని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జుక్కల్ మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయం ముట్టడించి ధర్నా చేపట్టారు .అనంతరం బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం క్యాంప్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఎల్లారెడ్డిలో మదన్మోహన్రావు క్యాంపు కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ప్రతినిధులు చంద్రశేఖర్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ., కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పుమేరకు 26,000 ఫిక్స్ చేయాలని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ ఆశలకు నష్టం కలిగించే పరీక్షలు పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసమించుకోవాలని గతంలో ఇచ్చినట్లుగా ప్రతి నెల రెండవ తేదీన పారితోషకాలు ఇచ్చిన హామీలను ప్రకారం ఆశలకు 50 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ఆదేశాల మేరకే జుక్కల్ తహసిల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో పుష్ప గౌడ్ నాగమణి లలిత విజయ సుమ గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేటలో రైతులు కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 18

మండలంలోని ఎల్లంపేట, సోమరం పేట గ్రామాలలో రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ., రైతులకు వరంగల్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



# రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం

## ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధియే నా లక్ష్యం. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు





ఎల్లారెడ్డి, జులై 18, సూర్య మేజర్ న్యూస్

రైతు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం తమదని, తమ ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకొని బ్రతికేలా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు అన్నారు. ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రములో ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ పాలాభిబిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 90 శాతం మంది రైతులు ఉన్నారని వారు అందరూ పేద వారేనని అసెంబ్లీలో తాను మాట్లాడానని అన్నారు. తాను ముఖ్యంగా మూడు విషయాలు ప్రస్తావించానని అందులో మొదటిది రైతు రుణమాఫీ, రెండవది పేదలకు ఇళ్ళు, మూడవది ప్రభుత్వ ఆసుపత్రి అని అన్నారు. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా మొదటిరోజు లక్ష రూపాయల మాఫీ ఒకేసారి అవుతుందని, 30 వ తేదీన 1 లక్ష 50 వేల రూపాయలు, మరియు ఆగస్టు 15 వరకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ అవుతుందని అన్నారు,కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికలలో భాగంగా మాట ఇచ్చామని,ఈ రోజు నెరవేర్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హరీష్ రావు రాజకీయ జీవితం ముగిసినట్లేనని ఏద్దేవా చేశారు. ఇవే కాకుండా ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధియే లక్ష్యంగా, పని చేస్తానని ,అభివృద్ధి చెసి చూపుతానని తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డి మండలంలోని మీసంపల్లి గ్రామంలో రైతు వేదికలో రైతులతో కలిసి రుణమాఫీ సంబరాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్,ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ ఎంపిపి చెన్న లక్ష్మణ్ , సొసైటీ డైరక్టర్ గోపికృష్ణ, వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సామేల్, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ అరీఫ్, నారా గౌడ్, గఫ్ఫార్, బిట్ల సురేందర్, పప్పు వెంకటేశం, విద్యా సాగర్, చింతల శంకర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, గదే తిరుపతి, రఫిక్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి.

ఎడపల్లి, జులై 18, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 61 పంపిణి చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల సమస్యల పట్ల మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణశాతం 75% పైన ఉండాలని ప్రధానోపాధ్యాయుల బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి వారి సంఖ్యను పెంచాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాహర్ బి నందాన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎల్లయ్య, రజిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, శంకర్ నాయుడు,బంజ కామప్ప, జనగాం మోహన్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, బండారు హబీబ్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై రైతులు జాగ్రత్త వహించాలి

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ జూలై 18

రైతులందరికీ రుణమాఫీ జరుగుతున్నందున సైబర్ క్రైమ్ జరిగే అవకాశం ఎక్కువ ఉన్నందున రైతులందరూ అనవసరమైన లింకులపై క్లిక్ చేయడం, మెసేజ్లు ఓపెన్ చేయడం, బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే ఓటిపిలు చెప్పడం ఎవరు చేయకూడదని, రైతులకు ఏవైనా రుణమాఫీ పై సందేహాలు సమస్యలు ఉన్న నేరుగా మీ సంబంధిత బ్యాంకులోని సంప్రదించలి. ముఖ్యంగా తెలియని వ్యక్తి లేదా అపరిచితుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినచో మీ పర్సనల్ విషయాలు ఎవరితో షేర్ చేయకూడదని సైబర్ క్రైమ్ జరిగినచో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించవలెను. సంబ ంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని మాచారెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభాకర్ తెలి పారు.



## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న
# మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**బిక్కనూరు, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**
మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నాడు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని గురువారం తక్షణ సహాయం కింద ప్రవీణ్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదును పార్టీ నాయకులకు పంపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పంపిన పదివేల రూపాయల నగదును బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడాల అరుణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెట్టు ప్రవీణ్ కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## బిచ్కుంద మండలంలో
# ఉరుములు మెరుపులతో మోస్తారు వర్షం

**బిచ్కుంద, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**
బిచ్కుంద మండలంలో గురువారం సాయంత్రం ఐదు గంటల నుండి ఆకాశం మేఘావృతమై పెద్ద ఎత్తున ఉరుములు మెరుపులతో ముసురుతో కూడిన మోస్తారు వర్షం కురుస్తుండడంతో ఈ మోస్తారు వర్షంతో పలు అరుతడి పంటలు మరియు వరి నాట్లు కు సన్నద్ధం అయిన రైతులు ఇదివరకే నాట్లు పూర్తి చేసుకున్న రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం వల్ల అరుతాడి పంటలైన సోయా మినుము పెసర తొగర తదితర పంటలకు చీడపడల బెడద తగ్గుతోందని అంతేకాకుండా పంటలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఏపుగా ఎరుగుతాయని పలు పంట దిగుబడులకు సంబంధించిన పిచికారి మందులను సైతం చేసుకునే అవకాశం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వరి నాట్లు ఇదివరకు పూర్తి చేసుకున్న రైతులు తమ వారి నాట్లలో కలుపు తీయడం మొదటి దఫ మందులు వేసుకుని వరిపైర్లు ఏపుగా పెరిగే అవకాశాలు ఉంటాయని నాట్లు ఇప్పుడిప్పుడే వేసుకునే రైతులు సైతం వర్షపు నీటి ద్వారా నాట్లను వేసుకుంటే తొందరగా వరి నాటు మొక్కలు నాటుకుంటాయని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో వైద్య శిబిరం
## పాల్గొన్న ప్రిన్సిపాల్ భారత్ భూషణ్ వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు





**బిచ్కుంద, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**
బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని డాక్టర్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు భారత్ భూషణ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ ఉమాకాంత్ విద్యార్థులకు వైద్య పరీక్షలు మరియు వైద్య చికిత్సలో భాగంగా మందులను పంపిణీ చేస్తూ ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయమై విద్యార్థులకు పలు సూచనలు జారీ చేశారు. పాఠశాలలో సమయం ప్రకారం అందించే మెనూకు అనుగుణంగా ఇచ్చే ఆహార పదార్థాలను నిర్లక్ష్యం చేయకుండా తీసుకుంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో డాక్టర్ ఉమాకాంత్ తో పాటు ప్రధానోపాధ్యాయులు భారత్ భూషణ్ మరియు వైద్య సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ కు
## వినతి పత్రం అందించిన ఆశా వర్కర్ల సంఘ నాయకురాళ్లు..!



**ఎల్లారెడ్డి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**
గత దశాబ్ద కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఆశా వర్కర్స్ ప్రధాన సమస్యలైన నెలకు 18 వేల రూపాయల గౌరవ వేతనం, ఫిక్స్ జాబ్ చార్ట్ రూపొందించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందించాలని, తమతో చేయిస్తున్న అదనపు పనులకు అదనపు అలవెన్సును చెల్లించాలని సంవత్సరానికి 20 రోజుల వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు కు ఆశాలు అందించారు. ఎమ్మెల్యే అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి, దృష్టికి తీసుకువెళ్తానని ధీమానిచ్చారు.

# బస్టాండ్ లో అక్రమ కట్టడాల కూల్చివేత

**బోధన్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్**



బోధన్ బస్టాండ్ ఆవరణలో ఉన్న అక్రమ కట్టడాలను ఆర్టీసీ అధికారులు కూల్చివేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య రేకుల షెడ్డులను తొలగించారు. కోర్టు ఆదేశాలు మరియు చట్టప్రకారమే ఆర్టీసీ స్థలంలో నిర్మించిన వాటిని పోలీసు సహకారంతో తొలగిస్తున్నట్టు డి ఎం శ్రీనివాస్ తెలిపారు. బోధన్ ఆర్టీసీ స్థలంలో ఏండ్ల తరబడి అక్రమంగా రేకుల షెడ్లు వేసి వ్యాపారులు కొనసాగిస్తున్నారు. కొందరు వాటిపై నెలసరి అద్దె కూడా పొందుతున్నారు. ఆర్టీసీ స్థలంలో కబ్జాలో ఉన్నవారికి నోటీసులు సర్వ్ చేసి చట్టప్రకరమే జె సి బి లతో కూల్చివేశామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.